తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
బుధవారం
28 జనవరి 2026
పేజీలు : 12
Follow :

# మున్సిపల్ ఎన్నికలకు షెడ్యూల్



## నామినేషన్ల ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు పూర్తి

### జిల్లా కలెక్టర్ పట్నాయక్

**నారాయణపేట జిల్లా బ్యూరో జనవరి 27(జనం సాక్షి):** నారాయణపేట జిల్లాలోనీ నాలుగుమున్సిపాలిటీలు నారాయణపేట,మక్తల్, కోస్గి, మద్దూరులో వార్డు ఎన్నికల నామినేషన్ల స్వీకరణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. మంగళవారం హైదరాబాద్ నుంచి సీ.ఎస్. కే రామకృష్ణా రావు, డీజీపీ శివధర్ రెడ్డితో కలిసి రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదినీ అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్లు, మున్సిపల్ కమిషనర్ల లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రంలోని 116 మున్సిపాలిటీలు,7 మున్సిపల్ కార్పొరేషన్ ల నిర్వహణ కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ల కు సూచించారు. గత నెల డిసెంబర్ లో మూడు దశల్లో పంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించినట్లే, మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలని ఆమె తెలిపారు. అనంతరం ఎన్నికల కమిషనర్ మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్డ్ ను విడుదల చేశారు. కాగా నారాయణపేట కలెక్టరేట్ లోని వీసీ హాల్ నుంచి మిగతా 5లో..



**మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 27 (జనం సాక్షి) :** మున్సిపల్ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డితో కలిసి మున్సిపల్ ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి రాణి కుముదిని జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో మున్సిపల్ ఎన్నికలను పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉన్నట్లు రాష్ట్ర ఎన్నికల అధికారికి వివరించారు. నామినేషన్ల స్వీకరణకు సంబంధించి అన్ని కేంద్రాల్లో తగిన ఏర్పాట్లు చేస్తున్నామని, ఎలాంటి లోపాలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేస్తూ, ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను వీడియో చిత్రీకరణ చేయాలని, ఎన్నికల విధులు నిర్వహించే అధికారులకు శిక్షణ తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. సరిపడా సిబ్బంది, బ్యాలెట్ పేపర్లు అందుబాటులో ఉంచుకోవడంతో పాటు, పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. అధికారులంతా సమన్వయంతో పనిచేసి ఎన్నికల ప్రక్రియను సజావుగా పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు అదనపు కలెక్టర్ నగేష్ , జెడ్పి సీఈవో ఎల్లయ్య డిఆర్డిఓ శ్రీనివాసరావు, డీఎస్పీలు, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి మున్సిపల్ కమిషనర్లు, ఎన్నికల అధికారులు,ఇతర అధికారులు పాల్గొన్నారు.

**వనపర్తి జిల్లాల్లో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీగా చర్యలు - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**మున్సిపల్.సాధారణ ఎన్నికలు -2026**

**పారదర్శకంగా స్వేచ్ఛాయితంగా నిర్వహించేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలి**



**మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని**



**వనపర్తి బ్యూరో జనవరి 27 జనంసాక్షి** మున్సిపల్ సాధారణ ఎన్నికలు పకడ్బందీగా, పారదర్శకంగా స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించే విధంగా కృషి చేయాలని రాష్ట్ర ఎనికల కమిషనర్ రాణి కుముదిని ఆదేశించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, డి.జి.పి.లతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎన్నికల నిర్వహణపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు మిగతా 8లో..

# క్షయ నిర్ధారణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. రవికుమార్



నాగర్ కర్నూల్ జనవరి 27 (జనంసాక్షి): నాగర్ కర్నూల్ క్షయ వ్యాధి నిర్ధారణ శిబిరాలను నిర్వహించినప్పుడు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె రవికుమార్ తెలిపారు. మంగళవారం నాడు ప్రధానమంత్రి టీబి ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా నాగర్ కర్నూల్ మండలంలోని పుల్జాల, మల్కాపూర్ గ్రామంలో క్షయ వ్యాధి నిర్ధారణ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ మాట్లాడుతూ, క్షయవ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించి చికిత్స అందించడం ద్వారా పూర్తిగా నయం చేయవచ్చును. క్షయ వ్యాధికి ఉచితంగా మందులతో పాటుగా పోషకాహార కిట్ ను అందజేస్తున్నామని, మంచి మాంసకృతులు గల పోషకాహార కిట్ ను వినియోగించడం వల్ల క్షయ వ్యాధి మిగతా 3లో..

## అక్రమ చేపల చెరువుల నిర్మాణంలో జెసిబి, హిటాచీలు

# రాత్రిరాత్రికి పరార్

- జనం సాక్షికి స్పందనకు కదలిన కదలిన మండల రెవెన్యూ సిబ్బంది
- పై అధికారులకు నివేదిక పంపాము : ఎర్రవల్లి తహసిల్దార్ నరేష్



**గద్వాల నడిగడ్డ,జనవరి 27(జనం సాక్షి);** జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండల పరిధిలోని సాసనూలు గ్రామ శివారులో శ్రీశైలం నీటిముంపు భూములలో అక్రమ చేపల చెరువుల కోసం పనిచేస్తున్న జెసిబి, ఇట్టార్చిలు సోమవారం రాత్రి రాత్రికి పరారైనట్లు గ్రామస్తులు తెలిపారు. జనం సాక్షి వరుస కథనాలతో మండల రెవెన్యూ తహసిల్దార్ తో పాటు సిబ్బంది ఇది ప్రభుత్వ భూమి అని తేల్చి మిగతా 9లో..

# ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి సుడిగాలి పర్యటన









నాగర్ కర్నూల్ జనవరి 27 (జనంసాక్షి):
నాగర్ కర్నూల్ పట్టణంలో 7, 20, 18, 17, 15, 3 వార్డులలో పర్యటించి కొత్త సిసి రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలను ప్రారంభించడం జరిగింది. మరియు అవసరం ఉన్నచోట వాటి నిర్మాణాలకు భూమి పూజ చేసి పనులను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్రంలోనే నాగర్ కర్నూల్ పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందు వరుసలో నిలబెడతానని, అత్యధిక నిధులు తీసుకువచ్చి పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దుతానని రాబోయే రోజుల్లో పట్టణంలో అన్ని వార్డులలో సీసీరోడ్లు, డ్రైనేజ్ వ్యవస్థలు పూర్తి చేస్తామని. పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనైజ్ పనులు ఇప్పటికే పూర్తి కావస్తున్నాయని, మంచి నీటి అవసరాలకు గాను అమృత్ 2.0 కింద అన్ని వార్డులకు తాగునీటి పైప్ లైన్ వసతి కూడా కల్పిస్తున్నామని. తాను ఎప్పుడూ కూడా ప్రజల కోసం పని చేస్తానని, తాను ప్రజల మనిషినని ఎవరికి ఎలాంటి ఇబ్బంది ఉన్నా క్యాంప్ ఆఫీస్ కు వచ్చి తనను కలవచ్చని రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆదరించి పెద్ద ఎత్తున గెలిపించాలని ఆయన ఈ సందర్భంగా ప్రజలను కోరడం జరిగింది. ఎమ్మెల్యే తో పాటు పట్టణంలోని మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆయా వార్డుల ప్రజలు ఉన్నారు.







## లింగంపల్లి ఎల్లమ్మను దర్శించుకున్న కుంభం

నారాయణపేట జనవరి 27(జనం సాక్షి):
నారాయణపేట మండలం లింగంపల్లి గ్రామంలో జరిగే సుప్రసిద్ధ ఎల్లమ్మ తల్లి జాతర మహోత్సవంలో భాగంగా మంగళవారం మాజీ డీసీసీ అధ్యక్షుడు, నియోజకవర్గ ఇంచార్జి కుంభం శివకుమార్ రెడ్డి పాల్గొని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలు, యువ కులు, రైతులు అందరూ సంతోషంగా ఉండాలని ఎల్ల మ్మ తల్లిని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి ,మాజీ చైర్మన్ బండి వేణుగోపాల్, మండల ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సాధారణ ఆసుపత్రికి అధునాతన బిపి ఆపరేటర్‌ల అందజేత

దాతృత్వం చాటుకున్న కార్యాలయ సూపర్డెంట్ ఏం. రవి

ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ వి.శేఖర్



నాగర్ కర్నూల్ జనవరి 27 (జనంసాక్షి): నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో పనిచేస్తున్న కార్యాలయ సూపర్డెంట్ ఎం.రవి మంగళవారం నాడు జనరల్ ఆసుపత్రి డిప్యూటీ సూపర్డెంట్ డాక్టర్ వి.శేఖర్ కు 4 బి.పి.ఆపరేటర్లను రోగుల ఉపయోగాహర్తం అందజేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో పెరుగుతున్న రోగులకు ప్రతిరోజు సాధారణంగా రక్త ఒత్తిడిని పరీక్షించే అధునాతన బిపి ఆపరేటర్లను అందజేసి దాతృత్వాన్ని సేవాతత్పరతను చాటుకున్నారు. అందజేసిన నాలుగు బీపీ ఆపరేటర్లను గైనకాలజీ, ఆర్థోపెడిక్, సాధారణ శస్త్ర చికిత్సలు, ఫిమేల్ జనరల్ వార్డులకు డిప్యూటీ సూపర్డెంట్ డాక్టర్ వి.శేఖర్ అందజేశారు. ఆసుపత్రిలో పనిచేస్తూ సిబ్బంది ప్రజా ఆరోగ్యానికి వినియోగమయే వస్తువులు అందజేస్తున్నందుకు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ ఉపసంచాలకులు సీజే వసంత్, పరిపాలన అధికారులు ఏ.రామచంద్రయ్య, కే.మహేశ్వర్, కార్యాలయ సూపర్డెంట్ మీర్ గాలిబ్ అలీ, నర్సింగ్ అధికారి ఎం.ఆనంద్, ఆసుపత్రి నర్సింగ్ అధికారులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కార్మికులకు దుస్తుల పంపిణీ

నారాయణపేట జనవరి 27(జనం సాక్షి):
నారాయణపేట మార్కెట్ యార్డులో పనిచేసే కార్మికులకు మంగళవారం మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్ సదా శివారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ జిల్లా మాజీ అధ్యక్షుడు కే.శివకుమార్ రెడ్డి ఎమ్మెల్యే చిట్టెం పర్నికా రెడ్డి ఆదేశాల మేరకు దుస్తులు పంపిణీ చేశారు.మార్కెట్లో పనిచేస్తున్న దడ్ వాయిలు, హమాలీలు,చాట కూలీలు అందరూ పాల్గొని ఈ చిరు కానుకను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కోణంగేరి హనుమంతు, మార్కెట్ డైరెక్టర్లు, మార్కెట్ సిబ్బంది, మార్కెట్ వ్యాపారస్తులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.





## మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల

పెబ్బేరు జనవరి 27 (జనం సాక్షి)
పెబ్బేరు మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైంది. ఇందులో భాగంగా స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని మొత్తం 14,333 ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు: 7,076, స్త్రీలు: 7,257 ఉన్నారు. మొత్తం 12 వార్డులు ఉండగా, 4 పోలింగ్ కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు.

**నేటి నుంచి నామినేషన్లు...**

ఎన్నికల షెడ్యూల్ ప్రకారం 28 (బుధవారం) నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కానుంది. నామినేషన్ల స్వీకరణ కోసం మున్సిపాలిటీలో కేంద్రాలను ఏర్పాటు చేశారు. అభ్యర్థులు తమ నామినేషన్లను జనవరి 30వ తేదీ సాయంత్రం 5:00 గంటల వరకు దాఖలు చేయవచ్చు. జనవరి 31న నామినేషన్ల పరిశీలన చేపట్టి, అదే రోజు సాయంత్రం అర్హత పొందిన అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తారు. ఫిబ్రవరి 3వ తేదీ మధ్యాహ్నం 3:00 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఇచ్చారు. అనంతరం తుది బరిలో నిలిచే అభ్యర్థుల జాబితాను విడుదల చేస్తారు.

- నామినేషన్ల ప్రారంభం: 28.01.2026 (ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5:00 వరకు)
- నామినేషన్ల ముగింపు: 30.01.2026 (సాయంత్రం 5:00 గంటల వరకు).
- పోలింగ్ తేదీ:లి 11.02.2026 (ఉదయం 7:00 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు)
- ఓట్ల లెక్కింపు: 13.02.2026 (ఉదయం 8:00 గంటల నుంచి). ఫలితాల ప్రకటన: ఓట్ల లెక్కింపు పూర్తయిన వెంటనే ఫలితాలు వెల్లడిస్తారని అధికార వర్గాలు తెలిపాయి.

## ఘనంగా శివ స్వాముల మహా పడిపూజ



నాగర్ కర్నూల్ జనవరి 27 (జనంసాక్షి):
నాగర్ కర్నూల్ పట్టణంలోని రూబీ గార్డెన్ దగ్గర గురుస్వామి బోజ్జన్న నివాసములో మంగళవారం నాడు గురు స్వామి పలుస విజయ్ కుమార్ స్వామి ఆధ్వర్యంలో శివ స్వాముల మహా పడిపూజ కార్యక్రమాన్ని వైభవంగా శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమంలో శివ స్వాములు శివనామ స్మరణ చేసుకుంటూ భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి పంచామృత, బిల్వ, భస్మ, పుష్ప అభిషేకాలు చేశారు. శివనామస్మరణతో మారు మోగించారు, అనంతరం తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో శివ దీక్షాస్వాములు, గురు స్వాములు, భక్తులు, కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

నారాయణపేట జనవరి 27(జనం సాక్షి):
మిషన్ భగీరథ పథకం లో రాష్ట్రవ్యాప్తంగా 16 వేల మంది పనిచేస్తు న్నారనీ వారికి మిషన్ భగీరథ కార్పొరేషన్ ఏర్పాటు చేసి సకాలంలో వేతనాలు చెల్లించాలని టియుసిఐ జిల్లా అధ్యక్షులు ఎస్ కిరణ్ అన్నారు. తెలంగాణ ప్రగతిశీల మిషన్ భగీరథ కాంట్రాక్ట్ , అవుట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టర్ కార్యాలయం ఏఓ శ్రీధర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు ఎస్ కిరణ్, బి నర్సింహా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సూమారు 16 వేల మంది మిషన్ భగీరథ తాగునీరు అందించె ప్రాజెక్టులో పని చేస్తున్నారన్నారు. వేతనాల చెల్లింపు చట్టం ప్రకారము ప్రతినెల 5వ తేది లేక 10వ తేది లోపు వేతనాలు ఇవ్వాలనీ కాని సదరు ఏజెన్సిలు ఐదు నెలలుగా 10 నెలలుగా వేతన బకాయిలతో కార్మికులను చాలా ఇబ్బందు లకు గురి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పి.ఆంజనే యులు, నరసింహారెడ్డి, మహే ష్, శ్రీనివాస్ శెట్టి, బ్రాహ్మం, డి శ్రీనివాస్, మునీర్, జానకి రామ్, బాలరాజ్, శ్రీకాంత్, సాయిరాం, భాస్కర్ ఆంజ నేయులు తదితరులు పాల్గొన్నారు.



# స్పీకర్ నిర్ణయాన్ని ఎమ్మెల్యే గౌరవించాలి

ఎంపీ.డీకే. అరుణ డిమాండ్

గద్వాల టౌన్ జనవరి 27 జనంసాక్షి

స్పీకర్ నిర్ణయాన్ని గద్వాల ఎమ్మెల్యే గౌరవిం చాలని ఎంపీ డీకే అరుణ అన్నారు. మంగళవారం నా డు జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయం నందు మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భ ంగా మహబూబ్ నగర్ ఎంపీ మీడియాతో మాట్లా డుతూ గద్వాల శాసనసభ్యులు బండ్ల క్రిష్ణమోహన్ రెడ్డిపై మండిపడ్డారు. గద్వాల ఎమ్మెల్యే ఏ పార్టీలో ఉంటే ఆ పార్టీ కండువా కప్పుకోవాలని ఎంపీ డీకే అరుణ డిమాండ్ చేశారు. గద్వాల పట్టణంలో ఎవరికి ఓటు అడిగే హక్కు లేదని,ఏమి అభివృద్ధి చేశారో పట్టణ ప్రజలకు తెలుసని అన్నారు. తెలంగాణ స్పీకర్ ఇచ్చిన తీర్పు ప్రకారం గద్వాల ఎమ్మెల్యే బండ్ల క్రిష్ణమోహన్ రెడ్డి ఏ పార్టీలో వున్నారో ఆ పార్టీ కండువా కప్పుకుని ఎన్నికల్లో



తిరగాలని మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ డిమాండ్ చేశారు.ఏ మొహం పెట్టుకుని పట్టణం లో ఎమ్మెల్యే ప్రచారం చేస్తాడని ఆమె అన్నారు. ఏ పార్టీలో ఉంటే ఆ పార్టీ పాట పాడటం గద్వాల ఎమ్మెల్యేకే సొంతమని ఆమె అన్నారు.ప్రజలకు పంపిణీ చేసిన ప్లాట్ల పట్టాలు లాక్కొని డబుల్ బెడ్ రూం ఇండ్లు నిర్మిస్తామని అసెంబ్లీ ఎన్నికల్లో ఆశ చూపారు. ఆసుపత్రికి, స్కూల్ కి,కాలేజికి అన్నింటికి ఆ భూమిని వినియోగిస్తున్నారు.సొంత స్థలం ఉంటేనే ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని అంటు న్నారు. ఇప్పటికి ఆ పేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లు కూడా ఇవ్వలేదు.ప్రైవేటు భూములు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేసి మార్కెట్ రేటు ప్రకారం ఇవ్వాలని భావించి సొంత నిధులు అదనంగా ఖర్చు చేసి 78 ఎకరాల భూమి కొనుగోలు చేసి పేదలకు పట్టాలు పంపిణీ చేశాం. పిల్లిగుండ్లలో నాడు మంత్రి హోదాలో 3 వేల మందికి పట్టాల పంపిణీ చేశామన్నారు. గద్వాల పట్టణం అభివృద్ధి చెందాలంటే మునిసిపల్ ఎలక్షన్లలో కుల మత బేధం లేకుండా బిజెపి పార్టీకి పట్టం కట్టాలని డీకే అరుణ కోరారు.

## దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్ పిలుపు**



**నంగునూరు, జనవరి 27(జనం సాక్షి)**

సిఐటియు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 12వ తేదీన జరుగుతున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను కార్మిక వర్గం అధిక సంఖ్యలో పాల్గొని ఈ సమ్మె కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంగళ వారం నంగునూరు మండల కేంద్రంలో సిఐటియు మండల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, వి బి జి రాంజీ పథకాన్ని వెనక్కితీసుకోవాలన్నారు. సమావేశంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల కనకయ్య నంగునూరు మండలం నాయకులు అన్నరాజు ఎల్లయ్య శ్రీనివాసు దేవులపల్లి నర్సవ్వ దేవులపల్లి పోషవ్వ దేవులపల్లి దేవవ్వ కళావతి పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ చిత్ర పటం లేకుండ గణతంత్ర వేడుకలు

**మహిళా సమైక్య ఎపిఎం తీరుపై ఎమ్మార్పీఎస్ ఫైర్**

హత్నూర జనవరి 27 (జనం సాక్షి )

సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం మహిళా సమైక్య కార్యాలయం వద్ద సోమవారం నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలు రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ను అవమానపరిచేలా ఉన్నాయని ఎమ్మార్పీఎస్ నాయకులు మండిపడ్డారు. మహిళా సమైక్య ఎపిఎం తీరును తప్పుబడుతూ మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గణతంత్ర వేడుకలపై కనీస పరిజ్ఞానం లేకుండా వ్యవహరించడం ఏమిటని వారు ప్రశ్నిం చారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్ర పటం లేకుండా వేడుకలు నిర్వహించడం రాజ్యాంగాన్ని ధిక్కరించడమేనన్నారు. గణతంత్ర దినోత్సవం విలువ, ప్రాధాన్యత తెలియని ఇలాంటి అధికారుల పై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మైసగల్ల బుచ్చేంద్ర,గంధగల్ల ప్రసాద్,నల్లోల్ల మొగులయ్య,ప్రవీణ్, దుర్గా దాస్, ఎల్లయ్య,విజయ్,శంకర్,నాగేష్,రాజశేఖర్ తదితరులు ఉన్నారు.





## సమాజ సేవే మా ధ్యేయం

**- విస్డం రైసింగ్ ఫౌండేషన్**

**- సదాశివపేటలో యువకుల సేవా సంకల్పానికి ప్రజల మన్ననలు**

**సదాశివపేట జనవరి 27(జనం సాక్షి)**

సమాజ సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న యువతే నిజమైన మార్పుకు నాంది పలుకుతుందని మరోసారి నిరూపిస్తోంది సదాశివపేట పట్టణంలోని విస్డం రైసింగ్ ఫౌండేషన్. పట్టణంలోని 3వ వార్డుకు చెందిన కొందరు యువకులు ప్రైవేట్ ఉద్యోగాలు, చిన్నచిన్న వ్యాపారాలు చేసుకుంటూ, మొత్తం 20 మంది సభ్యులతో ఈ ఫౌండేషన్‌ను స్థాపించి, నిస్వార్థంగా ప్రజాసేవలో నిమగ్నమయ్యారు. స్థానిక ప్రజల అవసరాలను గుర్తించి, విస్డం రైసింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారు. ముఖ్యంగా పేద ప్రజలకు ఆరోగ్య సేవలు అందించాలనే ఉద్దేశంతో మెడికల్ క్యాంపులను నిర్వహిస్తూ, హాస్పిటల్ సిబ్బందిని నేరుగా ప్రజల వద్దకే తీసుకొచ్చి, ఆరోగ్య పరీక్షలు నిర్వహించడంతో పాటు అవసరమైన ఔషధాలను ఉచితంగా అందజేస్తున్నారు.

దీంతో అనేక మంది పేదలు వైద్య సేవలను సులభంగా పొందగలుగుతున్నారు. అంతేకాకుండా వివిధ రీహాబిలిటేషన్ సెంటర్లలో చికిత్స పొందుతున్న, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి తమ సొంత నిధులతో ఆర్థిక సహాయం అందిస్తూ మానవతా సేవకు అద్దం పడుతున్నారు. కాలనీల్లో నెలకొన్న తాగునీరు, పారిశుధ్యం, రోడ్లు వంటి ప్రజా సమస్యలను గుర్తించి, వాటిని మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నారు. విద్య కూడా సమాజ అభివృద్ధికి మూలమని భావించిన ఈ యువకులు, ఆర్థిక ఇబ్బందులతో పిల్లలను బడికి పంపలేని కుటుంబాలను గుర్తించి, ఆ పిల్లలకు ఆర్థిక సహాయం అందించి ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించారు. దీంతో విద్యకు దూరమవుతున్న అనేక మంది చిన్నారులకు భవిష్యత్తుపై ఆశ కలిగింది. విస్డం రైసింగ్ ఫౌండేషన్ సభ్యులు ప్రతి నెలా తమ సొంత ఆదాయంలో నుంచి కొంత మొత్తాన్ని సమాజ సేవ కోసం జమ చేసుకుంటూ, ఎలాంటి బాహ్య విరాళాలు తీసుకోకుండా సేవా కార్యక్రమాలను కొనసాగించడం విశేషం. వీరి సేవా కార్యక్రమాలను చూసి కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తూ, మరిన్ని యువకులు ఈ ఫౌండేషన్‌లో చేరేందుకు ఆసక్తి చూపిస్తున్నారు.

ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షులు మాట్లాడుతూ, “విస్డం రైసింగ్ ఫౌండేషన్ పూర్తిగా ప్రజా సేవకే అంకితం. ఇందులోని ప్రతి సభ్యుడు నిస్వార్థంగా సమాజానికి సేవ చేయాలనే సంకల్పంతో పనిచేస్తున్నారు. ఎవరినీ విరాళాల కోసం అడగకుండా, మా సొంత నిధులతోనే సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం” అని తెలిపారు. స్వార్థ ప్రయోజనాలకు దూరంగా, నిజమైన సేవాభావంతో ముందుకు సాగుతున్న ఈ యువకులు మరెందరో యువతకు ఆదర్శంగా నిలవాలని సదాశివపేట పట్టణ ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

## క్షయ నిర్ధారణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

నుంచి తొందరగా కోలుకుంటారు. క్షయ వ్యాధి సోకే అవకాశం గల మధుమేహ వ్యాధిగ్రస్తులు, ధూమపానము, మద్యపానం చేసేవారు, వయోవృద్ధులు, బరువు తక్కువ ఉన్నవారు, గతంలో క్షయ వ్యాధికి చికిత్స తీసుకుని కోలుకున్న వారు, క్షయ వ్యాధిగ్రస్తుల కుటుంబ సభ్యులు తదితరులు క్షయ వ్యాధి నిర్ధారణ శిబిరానికి వచ్చి పరీక్షలు చేయించుకోవాలని ప్రజలకు తెలిపారు. మంగళవారం నాడు రవి శంకర్ కళాజాత బృందము పులిజాల, మల్కాపూర్ గ్రామంలో క్షయ లక్షణాలు, వ్యాప్తి, నివారణ, చికిత్స, పోషకాహారం గురించి పాటల ద్వారా ప్రజలకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో భవిష్య భారత్ స్వచ్ఛంద సంస్థ మేనేజర్ సబ్జెక్ట్ అలీ, ఎం ఎల్ హెచ్ పి ప్రీతి, ఎస్ టి ఎస్ శ్రీను, అమన్, ఏఎన్ఎం వనజ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నాగసముద్రాల గ్రామంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**కోహెడ జనవరి 27:( జనం సాక్షి):-**మండలంలోని నాగసముద్రాల గ్రామంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను మంగళవారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పెరిక రామచంద్రం లబ్ధిదారులకు అందజేశారు. గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలనలో పేదలకు న్యాయం జరుగుతుందని, ముఖ్యమంత్రి సహాయ నిధి బడుగులకు ఆసరాగా నిలుస్తోందని రామచంద్రం అన్నారు. రాబోయే రోజుల్లో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం సహాయం అందుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆపదలో అపన్న హస్తం సీఎం సహాయనిధి

**- చెక్కుల ను లబ్ధిదారులకు అందచేసిన కాంగ్రెస్ నాయకులు**



కోహెడ జనవరి 27:( జనం సాక్షి):- మండలంలోని వరికోలు గ్రామం లో మంగళవారం ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి సహాయ నిధి ద్వారా మన హుస్నాబాద్ ఎం ల్ ఏ రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ సహకారంతో కాపర్తి పద్మ కు రూ.20,000 , మడ్డి రేణుక రూ. 37,000, కోహెడ అంజయ్య రూ.35,000 , అక్కి కిష్టయ్య రూ.30,000 చెక్కులను లబ్ధిదారులకు ఏ ఎం సి చైర్ పర్సన్ బోయిని నిర్మల- జయరాజు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమం లో పాలుగోన్నా గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు. సర్పంచ్ సుదగోని దేవరాజ్ కాంగ్రెస్ పార్టీ శాఖ అధ్యక్షులు శనిగరం తిరుపతి, సోషల్ మీడియా అధ్యక్షులు కాపర్తి శ్రీనివాస్, వార్డ్ సభ్యులు ఎండీ రజాక్, రాజిరెడ్డి, బత్తిని రాజు, బోయిని బాబు, చల్లూరు లక్ష్మయ్య, మెండే పర్శరాములు, వేం కొమురయ్య తదితరులు పాల్గోన్నారు.

## చేర్యాల మున్సిపాలిటీలో బీఆర్ఎస్ అభ్యర్థుల ప్రకటన

**చేర్యాల (జనంసాక్షి) జనవరి 27 :** చేర్యాల మున్సిపాలిటీలో గెలుపు దిశగా బిఆర్ఎస్ పార్టీ మొదటి విడతగా ఎంఎల్ఏ పల్లా రాజేశ్వర్ రెడ్డి మున్సిపల్ కౌన్సిలర్ అభ్యర్థుల జాబితాలో భాగంగా 1వ వార్డు ఆవుషర్ల నాగమణి కిష్టయ్య,4వ వార్డు: నిమ్మ సుప్రజ రాజీవ్ రెడ్డి,6వ వార్డు ముస్త్యాల అరుణ బాల నర్సయ్య,8వ వార్డు భువనాద్రి సురేష్,9వ వార్డు వీరబత్తిని సదానందం,10వ వార్డు మేడిశెట్టి ఉమ శ్రీధర్ ను ప్రకటిస్తూ వీరు చేర్యాల ప్రజలకు అభివృద్ధి, సంక్షేమం అందించే బలమైన బృందం అని, అభ్యర్థులందరూ పార్టీకి అంకితభావంతో, ప్రజల సమస్యల పట్ల సున్నితత్వంతో పనిచేసే నాయకులు అని,ప్రతి ఒక్కరూ మద్దతిచ్చి, బిఆర్ఎస్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని తెలిపారు

## ఎక్సైజ్ నేరాల దాడుల్లో దొరికిన వాహనాలకు నేడు వేలం

- కల్వకుర్తి ఎక్సైజ్ సిఐ వెంకట్ రెడ్డి

**కల్వకుర్తి జనవరి 27 (జనం సాక్షి)**
కల్వకుర్తి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో అక్రమంగా నాటు సారా బెల్లం రవాణా చేస్తూ పట్టుబడిన పలు బైకులు ఆటో ఫోర్ వీలర్ వాహనాలను ఈనెల 28న బుధవారం కల్వ కుర్తిలోని హైదరాబాద్ రోడ్ మార్కెట్ యార్డ్‌లో ఉన్న నూతన ఎక్సైజ్ కార్యాలయం నందు ఉదయం 11 గంటలకు వేలం నిర్వహిస్తున్నా మని ఈ కార్యక్రమానికి నాగర్ కర్నూల్ జిల్లా ఎక్సైజ్ అధికారి గాయత్రి సమక్షంలో వేలంపాట నిర్వహిస్తున్నట్లు కల్వకుర్తి ఎక్సైజ్ సీఐ వెంకట్ రెడ్డి ఒక ప్రకటన తెలిపారు. ఆసక్తి గలవారు నిర్ణీత రుసుము చెల్లించి వేలం పాటలో పాల్గొనవలసిందిగా వారు తెలియజేశారు.

## అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా

- బిఎస్పి పార్టీ 11 వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా ఎర్ర యాదమ్మ

**కల్వకుర్తి జనవరి 27(జనం సాక్షి)**



కల్వకుర్తి మున్సిపల్ 11వ వార్డు కౌన్సిలర్ గా బహుజన సమాజ్ పార్టీ నుండి ఎర్ర యాదమ్మ బరిలో దిగుతున్నారు. మున్సిపల్ ఎలక్షన్ లో 11వ వార్డు కౌన్సిలర్ పోటీ చేస్తున్నారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ... గత ప్రభుత్వాలు పట్టణాలను ఏమాత్రం పట్టించుకోలేదని దోచు కోవడం దాచుకోవడం తప్ప అభివృద్ధి చేయడం లేదని తెలిపారు. బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు రెండు కలిసి ప్రజలను మోసం చేస్తున్నాయని అన్నారు. రానున్న కల్వకుర్తి మున్సిపల్ ఎలక్షన్లో ఈ రెండు పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలని బహుజన సమాజ్ పార్టీ నుంచి నిలబడుతున్న అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఎర్ర యాదమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. బావుజన సమాజ్ పార్టీ అంటేనే బడుగు బలహీన వర్గాల పేదల పార్టీ ని ఆదరించి ఓట్లు వేయాలని తెలిపారు. చదువుకునే వ్యక్తిగా నాకు 11వ వార్డ్ కౌన్సిలర్ గా అవకాశం ఇస్తే అభివృద్ధి ఏంటో చేసి చూపిస్తానని తెలిపారు.

## ఆలయానికి సుధా రవి సాగర్ విరాళం



**శ్రీరంగాపూర్ జనవరి 27 జనం సాక్షి**
శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని శ్రీ ఆది బసవేశ్వర ఆలయానికి 13వ వార్డు మెంబర్ సుధా రవి సాగర్ 2000 రూపాయలు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా గుడి చైర్మన్ ఆంజనేయులు మాట్లాడుతూ శ్రీ మల్లికార్జున భ్రమరాంబ దేవి ఆశీస్సులు ఎల్లప్పుడూ వారికి వారి కుటుంబానికి ఉండాలని ఆ దేవుని మనస్పూర్తిగా కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆది బసవేశ్వర స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్ల నిర్మాణాలకు కొలతలు

**పెబ్బేరు జనవరి 27 (జనం సాక్షి)**
ఇందిరమ్మ ఇళ్ల బిల్లుల కోసం అధికారులు లబ్దిదారుల ఇళ్ల నిర్మాణ కొలతలు తీసుకున్నారు. ఎమ్మెల్యే మెగా రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం అధికారులు నిర్ణయం తీసుకున్నట్లు మాజీ సర్పంచ్ రవీందర్ నాయుడు తెలిపారు. లబ్ధిదారులతోపాటు గృహ నిర్మాణ శాఖ ఎఈఈ వెంకట్రాములు, పాతపల్లి మాజీ సర్పంచ్ రవీందర్ నాయుడు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## తారా కళాశాలను సందర్శించిన కళాశాల విద్యా జెడి

**సంగారెడ్డి, జనవరి 27( జనం సాక్షి)**



సంగారెడ్డిలోని తారా ప్రభుత్వ కళాశాలను విద్యా శాఖ జాయింట్ డైరెక్టర్ ప్రొఫెసర్ బాల భాస్కర్ మంగళవారం సందర్శించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణా తెలిపినారు. ఉన్నత విద్యా శాఖ కళాశాల జాయిన్ డైరెక్టర్ తారా కళాశాలను సందర్శించి నూతన బిల్డింగ్ అభివృద్ధి స్థాయిని, విద్యార్థుల యొక్క రిజల్ట్సును, కళాశాలలో ప్రవేశపెట్టిన నూతన సర్టిఫికెట్ కోర్సులు, వాటి ద్వారా విద్యార్థులు పొందుతున్న ప్రయోజనాలను చూసి సంతృప్తిని వ్యక్తం చేశారు. అదేవిధంగా కళాశాలలో ప్రతి రూము సందర్శించి అధ్యాపకులు విద్యార్థులకు చేస్తున్న బోధనపై సంతృప్తిని వ్యక్తం చేయడమే కాకుండా కళాశాల విద్యార్థులు రిపబ్లిక్ డే పరేడ్లో పాల్గొనడం, జాతీయ సమైక్యత శిబిరాలకు ఎంపిక కావడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. ప్రత్యేకంగా కళాశాలలో నిర్వహించిన తంజావూర్ పెయింటింగ్ సంబంధించి సర్టిఫికెట్ కోర్సును ప్రశంసిస్తూ విద్యార్థులు వేసిన వివిధ పెయింటింగ్‌లను చూసి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్స్ అధ్యాపక బృందము పాల్గొన్నారు. కళాశాల అభివృద్ధికి సంబంధించి తమ పూర్తి సహాయ సహకారాలను అందిస్తామని పేర్కొన్నారు.

## నల్లత్రాచు నుండి ఉపాధ్యాయుడికి త్రుటిలో తప్పిన పెను ప్రమాదం

**అప్రమత్తతతో విషసర్పం నుండి తప్పించుకున్న చాల్కి ఉపాధ్యాయుడు శంకర్**

**తీవ్ర భయాందోళనలో ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థునులు**

**న్యాల్ కల్, జనవరి 27, (జనం సాక్షి) :** వివిధ రకాల సర్పాల్లో అత్యంత విషపూరిత మైనది, పెను ప్రమాదమైనది, నిమిషాల్లో ప్రాణాలను హరించేది నల్లత్రాచు (కింగ్ కోబ్రా) సర్పం. అత్యంత ప్రమాదకరమైన నల్లత్రాచు పాము నుండి ప్రభుత్వ ఉపాధ్యాయుడికి తృటిలో ప్రాణాపాయం తప్పిన సంఘ టన మంగళవారం ఉదయం చోటు చేసుకుంది. బాధిత ఉపాధ్యాయుడు శంకర్, ఉపాధ్యాయ సిబ్బంది, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. సంగారెడ్డి జిల్లా, న్యాల్ కల్ మండలం, చాల్కి ప్రాథమిక పాఠశాలలో.. మనూర్ మండలం, బెల్లాపూర్ గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు శంకర్ గత ఏడాదిన్నరకు పైగా న్యాల్‌కల్ మండలంలోని చాల్కి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నాడు. పాఠశాల ఆవరణలో శౌచాలయాల సౌకర్యం లేని కారణంగా మంగళవారం ఉదయం పాఠశాలకు కొద్ది దూరంలో ఉన్న స్మశాన వాటిక ఆవరణలో బహిర్భూమి కోసం వెళ్లాడు. బహిర్భూమి ప్రదేశంలో మూత్ర విసర్జన చేస్తున్న సమయంలో ఉన్నట్టుండి ఒక్కసారిగా నల్ల త్రాచు (కింగ్ కోబ్రా) పామును గుర్తించక పామును తొక్కడంతో ఒక్కసారిగా బుసలు కొట్టి ఒక్కసారిగా "షూ"కు కాటు వేసింది. ఉపాధ్యాయుడు శంకర్ తీవ్ర భయాందోళనలతో "నల్ల త్రాచు" పాము ముఖద్వారం పై "షూ" వేసుకున్న రెండు కాళ్ళతో బలంగా పామును తొక్కడంతో పాము మృత్యువాత పడింది. విషయం తెలుసుకున్న పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థునులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు.





పాఠశాల ఆవరణలో మరుగుదొడ్ల నిర్మాణాలు శిథిలమై, అసంపూర్తిగా, వృధా గా మారిన కారణంగానే మల, మూత్ర విసర్జన కోసం బహిర్భూమికి వెళ్లాల్సి వస్తుందని బాధిత ఉపాధ్యాయుడు శంకర్ ఆందోళన వ్యక్తం చేశారు. వారం రోజుల క్రితం పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి రాజేష్ రెడ్డికి ఘటనా స్థలంలోనే పాము కాటు నుండి తృటిలో ప్రాణాపాయం తప్పింది. ఈ మేరకు బాధిత ఉపాధ్యాయుడు శంకర్.. మండల విద్యాధికారి మారుతి రాథోడ్, ఎంపీడీఓ షగుప్త, పీఆర్ ఏఈ మహేష్, గ్రామ పంచాయతీ కార్యదర్శి రవికుమార్ లకు పాఠశాల ఆవరణలో నెలకొన్న పారిశుద్ధ్య లోపం, అసౌకర్యంగా, అసంపూర్తిగా మరుగుదొడ్ల నిర్మాణాలు, తదితర సమస్యలను దృష్టికి తీసుకువెళ్లారు. విషయం తెలుసుకున్న పీఆర్ ఏఈ మహేష్, స్థానిక కార్యదర్శి రవికుమార్ లు పాఠశాల ఆవరణలో నెలకొన్న సమస్యలను నేరుగా పరిశీలించారు.

## మాజీ కౌన్సిలర్ అంతిమ యాత్రలో ఎమ్మెల్యే బండ్ల





**గద్వాల టౌన్ జనవరి 27 జనంసాక్షి**
గద్వాల పట్టణంలోని 3వ వార్డ్ కు చెందిన మాజీ కౌన్సిలర్ గీతమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ బాసు హనుమంతు నాయుడు, మాజీ మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ సరిత తిరుపతయ్య వారి స్వగృహం చేరుకుని ఆమె పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అంతిమ యాత్రలో పాల్గొన్నారు. ఎమ్మె



ల్యేతో యువ నాయకుడు సాయి శ్యామ్ రెడ్డి,జిల్లా ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధిలు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు అల్పాహారం అందజేత



**మల్దకల్ జనవరి 27 (జనంసాక్షి)**
ప్రభుత్వ ఆదేశాల మేరకు మంగళవారం మల్దకల్ స్థానిక పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. సురేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక తరగతులకు హాజరయ్యే పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు నుంచి అల్పాహారం ప్రారంభించారు. మంగళవారంనుండి పరీక్షల వరకు 34 రోజులు ప్రతి రోజు ఒక్కొక్క రకమైన ఆల్పాహరము సాయం కాలం అందించబడుతుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు శుభ, భాస్కర్,జాకీర్ హుస్సేన్ పదవ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇంటిగ్రేటెడ్ స్కూల్ రాకతో మారనున్న నియోజకవర్గ రూపురేఖలు

**మంత్రి వాకిటి శ్రీహరికి ధన్యవాదాలు తెలుపుతూ విద్యార్థుల ర్యాలీ**

**మక్తల్, జనవరి 27 (జనంసాక్షి)**

మక్తల్ మండలంలోని గొల్లపల్లి సమీపంలో దాదాపు 200కోట్ల రూపాయలతో 25 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి మంత్రి వాకిటి శ్రీహరి భూమి పూజ చేసి పనులు ప్రారంభించగా మంగళవారం నియోజకవర్గ కేంద్రంలోని అన్ని గురుకులాలు ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థులు మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరితో పాటు సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతూ భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించి పాలాభిషేకం చేశారు. మక్తల్ పట్టణంలోని స్టేడియం గ్రౌండ్ నుంచి పురా వీధుల గుండా ర్యాలీ నిర్వహిస్తూ అంబేద్కర్ చౌరస్తా వరకు వేలాది సంఖ్యలో విద్యార్థులు పెద్ద ఎత్తున ధన్యవాదాలు తెలుపుతూ ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా గతంలో కేవలం గురుకులాలు ఏర్పాటు చేసి అద్దె భవనాల్లోనే వాటిని కొనసాగించారని, రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతి నియోజకవర్గ కేంద్రంలో వందలాది కోట్ల రూపాయలతో



ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మించి కార్పొరేట్ స్థాయికి ధీటుగా దాదాపు 2000 మందికి పైగా విద్యార్థులు ఒకే చోట చదువుకునే విధంగా అన్ని చర్యలు చేపట్టారని అన్నారు. భవిష్యత్తులో ఇంటిగ్రేటెడ్ స్కూల్ దేశవ్యాప్తంగా ఒక బెంచ్ మార్క్ తరహాగా మారిపోనున్నాయని కాంగ్రెస్ నేతలు జోష్యం చెబుతున్నారు.
మక్తల్ నియోజకవర్గం లో అతి తొందరగానే ఇంటిగ్రేటెడ్ స్కూలు కు అనుమతులు తీసుకురావడమే కాకుండా త్వరితగతిన స్థల ఏర్పాటు భూమి పూజ చేసి అతి తక్కువ కాలంలో నిర్మాణ పనులు పూర్తిచేసుకుని అందుబాటులోకి తీసుకువచ్చే విధంగా కృషి చేస్తున్న మంత్రి వాకిటి శ్రీహరికి నియోజకవర్గ ప్రజల తరఫున కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ ఏ. రవికుమార్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని గురుకులాల ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు విద్యార్థినిలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## పలు మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి

**వనపర్తి బ్యూరో జనవరి 27 జనంసాక్షి**

వనపర్తి పట్టణం 33 వ వార్డు కి చెందిన, పైపుల మల్లికార్జున్ తండ్రి విర బొమ్మ లక్ష్మి నారాయణ ఆకస్మికంగా మృతి చెందారు. ఇట్టి విషయం తెలుసుకున్న ,మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి,నేడు వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియ జేశారు. వనపర్తి పట్టణం 29 వ వార్డు కి చెందిన రిటైర్డ్ ఆర్టిసి కంట్రోలర్ అర్ వి గౌడ్ ఆకస్మికంగా మృతి చెందారు. ఇట్టి విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ,వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియ జేశారు.మాజీ మంత్రి గారి వెంట గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, పలస రమేష్ గౌడ్, ఉంగ్లం తిరుమల్, ప్రేమ్ నాథ్ రెడ్డి, నీల స్వామి, సయ్యద్ జమీల్ ,చిట్యాల రాము, వజ్రాల సాయిబాబా, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## మాదిగల ఐక్యవేదిక మండల నూతన కమిటీ ఎన్నిక



**వెల్దండ జనవరి 27 ( జనంసాక్షి ) :**

మాదిగల ఐక్యవేదిక మండల కమిటీని నూతనంగా మంగళవారం మాదిగల ఐక్యవేదిక వ్యవస్థాపక కమిటీ పకాడి జయప్రకాశ్,నక్కరకంటి శ్రీనివాసులు, కోయ్యల పుల్లయ్య, తక్కెళ్ళపల్లి శేఖర్,గుద్దటి ప్రభాకర్, తాండ్ర జంగయ్య,దార్ల కుమార్, దుబ్బ నాగేష్, కొమ్ముల పుష్పగిరి రావు ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా అధ్యక్షులుగా గొల్లోనిపల్లి గ్రామానికి చెందిన దూల సామెల్ ను ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా ముంగల్శెట్టి మల్లేష్, ఉపాధ్యక్షులులుగా పోలె వెంకటేష్, మంగళగిరి శ్రీను, దుబ్బ రమేష్,కార్యదర్శులుగా మీసాల రాజు, కలకొండ మోగులయ్య, గడుసు శివ,దాసరి శివప్రసాద్, కోశాధికారిగా పకాడి శశి కుమార్,సంయుక్త కార్యదర్శులుగా ముడి లక్ష్మణ్ (బాబు), పోలె వెంకటయ్య, కొమ్ము నాగయ్య, కొమ్ము జలేందర్, పకాడి రామాంజనేయులు, ప్రచార కార్యదర్శులుగా కొమ్ము రాములు, కట్ట సైదులు,తాండ్ర శ్రీను, ఈదులపల్లి శ్రీను, జోగు సైదులు, మీడియా కన్వీనర్ గా దండు జగన్, సంస్కృతిక కార్యదర్శిగా నల్ల జంగయ్య లను మరో 20 మందిని కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. అదేవిధంగా నూతనంగా ఎన్నికైన మండల కమిటీకి నాయకులు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పోలే అశోక్, చిన్న అంజయ్య, తలారి జంగయ్య,డీలర్ వెంకటయ్య, మల్లెపాకుల శేఖర్ ఇంకా పలువురు నాయకులు పాల్గొన్నారు.




## ప్రజా బాటలో శాఖాపూర్ విద్యుత్ వెలుగులు

**పెబ్బేరు జనవరి 27 (జనం సాక్షి)**

ఎమ్మెల్యే మేఘారెడ్డి ఆదేశానుసారం సర్పంచ్ నిఖిత ఆధ్వర్యంలో మంగళవారం విద్యుత్ శాఖ ఎస్ఈ తిరుపతి రావు ఎడి శివ శంకర్ రెడ్డి ఎఈ కిరణ్ కుమార్ రెడ్డి లైన్ మన్ కృష్ణయ్యలు ఊరూరా తిరిగారు. ఊరిలో ప్రతి వాడ తిరిగి అక్కడ ఉన్న సమస్యలను తెలుసుకొని వాటిని త్వరలో పరిష్కరిస్తామని వారు తెలిపారు. గత సర్పంచ్ ఎన్నికల లో భాగమైనప్పుడు ప్రజలు లో వోల్టేజి సమస్య ఉందని తెలిపారు. ఎన్నికలో ఇచ్చిన హామీ మేరకు సర్పంచ్ నిఖిత , నాయకుడు గోవింద్ నాయుడు వార్డు మెంబర్స్ గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అధ్యక్షులు జక్కుల శ్రీనివాసులు ఉపసర్పంచ్ పెండెం తిరుపతి వార్డు మెంబర్స్ శివ శంకర్ బాలరాం రామకృష్ణ కదుకుంట్ల నాగేశ్వరి సంద శశికల కటికే భారతి, కదుకుంట్ల శ్రావణ్ సంద చెన్నకేశవులు మోహన్ నర్సింహోలి తదితరులు పాల్గొన్నారు.

## కంబాలాపూర్ గ్రామ సర్పంచ్ ప్రజా వద్దకే పాలన పి విజయ్ కుమార్ రెడ్డి సర్పంచ్



**శ్రీరంగాపూర్ జనవరి 27 జనం సాక్షి.**

శ్రీరంగాపూర్ మండల పరిధిలోని కంబాలాపూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పి విజయ్ కుమార్ రెడ్డి కార్యవర్గ సభ్యులు పంచాయతీ కార్యదర్శి, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ వాళ్లు గ్రామాలలో ఉన్న సమస్యలను వీధి వీధి తిరుగుతూ రోడ్లపై నీళ్లను వదల వద్దని ప్రతి ఒక్కరూ ఇంకుడు గుంతలను నిర్మాణం నిర్మించుకోవాలని కరెంటు పోల్స్ డ్యామేజ్ ఉన్న వాటిని తొలగించి కొత్త వాటిని పునరుద్ధరించాలని రోడ్డుకి ఇరువైపులా కంపచెట్లను గుర్తించి వాటిని త్వరలోనే పూర్తిస్థాయిలో నిర్మూలిస్తామని గ్రామంలో వీధిలైట్లు, డ్రైనేజీ ,మిషన్ భగీరథ వాటర్ వచ్చేది ఎండాకాలం నీటిని పొదుపుగా వాడుకోవాలని, నీటిని వృధా చేయవద్దని అవసరమైన నీళ్లు వాడుకొని వాటిని టాప్ బిగించుకోవాలని సర్పంచ్ పి విజయ్ కుమార్ రెడ్డి ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు పంచాయతీ కార్యదర్శి ఆంజనేయులు యాదవ్, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ శ్రీనివాసులు, వార్డు మెంబర్లు లంబడి కృష్ణయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## ఎంపీడీవోను సన్మానించిన నాయకులు

**మునిపల్లి, జనవరి 27( జనం సాక్షి )**

నూతనంగా భాగ్యాధించే పట్టిన మునిపల్లి ఎంపీడీవో ను మునిపల్లి మండల కాంగ్రెస్ నాయకులు సతీష్ కుమార్, రామ్ రెడ్డి, నరేందర్ గౌడ్, రుద్ర కృష్ణ, విట్టల్ రెడ్డి లు శాలువాతో సత్కరించారు. ఇంతకుముందు ఎంపీడీవో గా విధులు నిర్వహించిన హరినందన్ రావు బదిలీపై వెళ్లడంతో నూతన ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టడంతో సత్కరించారు.



# నామినేషన్ల ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు పూర్తి

జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ వీసీ లో పాల్గొన్నారు.వీసీ అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీల ఎన్నికలకు షెడ్యూల్ విడుదల అయిందని, ఈ నెల 28 నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం అవుతుం దని, నామినేషన్ల ప్రక్రియ మొదలుకుని, నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణ, తుది జాబితా, గుర్తుల కేటాయింపు, పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ నిర్వహణ కు ఏర్పాట్లు, స్ట్రాంగ్ రూమ్, ప్రశాంత వాతావరణంలో పోలింగ్ నిర్వహణ, కౌంటింగ్ ప్రక్రియ వరకు ఎక్కడా ఎలాంటి చిన్న పొరపాట్లకు అవకాశం ఇవ్వకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆయా మున్సిపల్ కమిషనర్ లను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్ డీ సీ రాజేందర్ గౌడ్, డీఎస్పీ నల్లపు లింగయ్య, ఆర్డీవో రామచందర్ నాయక్, నోడల్ అధికారులు సాయిబాబా, జాన్ సుధాకర్, అబ్దుల్ ఖలీల్, రహమాన్, మున్సిపల్



కమిషనర్లు గోల్కొండ నర్సయ్య, శ్రీ రాములు, నాగరాజ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.




## నేటి నుండే చేర్యాల మున్సిపాలిటీలో అభ్యర్థుల దరఖాస్తుల స్వీకరణ

**చేర్యాల (జనంసాక్షి) జనవరి 27 :** తెలంగాణ రాష్ట్రంలో మరో ఎన్నికల జాతర మొదలు అయ్యింది. ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న మున్సిపల్ ఎన్నికల నగారా మోగింది. మంగళవారం తెలంగాణ ప్రభుత్వం, రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎన్నికల తేదీలను ప్రకటించడంతో అధికారులు పురపాలక సంఘ పాలక వర్గ సభ్యుల ఎన్నికల దరఖాస్తుల స్వీకరణ బుధవారం( నేటి నుండి) 28వ తేదీ నుండి 30వ తేదీ వరకు ప్రతి రోజూ ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ దరఖాస్తుల స్వీకరణ చేర్యాల అంగడి బజార్ నందు ఉన్నటువంటి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ పాత ప్రభుత్వ ఆసుపత్రిలో స్వీకరింకానున్నట్లు అధికారులు తెలిపారు. ఎవరికైనా ఎటువంటి సందేహాలు ఉన్న అక్కడికి వచ్చి అధికారులను సంప్రదించవచ్చు అని, అభ్యర్థులకు ఉన్న సందేహాలను తీర్చేందుకు అధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు.

## నామినేషన్ సెంటర్ బందోబస్త్ ఏర్పాట్లను పరిశీలించిన సిఐ

**మక్తల్, జనవరి 27 (జనంసాక్షి)**
బుధవారం నుండి ప్రారంభమయ్యే మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల సందర్భంగా మక్తల్ పట్టణ కేంద్రంలోని మున్సిపల్ ఎన్నికల నామినేషన్ కేంద్రాన్ని మక్తల్ సీఐ రామ్ లాల్, ఎస్ఐ భాగ్యలక్ష్మి రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు, ఇరిగేషన్ ఏఈ నాగ శివ లు కలిసి పరిశీలించారు. మక్తల్ లో మొత్తం 16 వార్డులకు ఎన్నికలు జరగనుండగా నామినేషన్ కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లు సమగ్రంగా ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. మున్సిపల్ ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సీఐ తెలిపారు. నామినేషన్ కేంద్రం వద్ద ఉన్న పోలీసులు ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా 100 మీటర్ల పరిధి నియమాలను పాటించాలని, అనుమతి లేకుండా ఎవరిని అనుమతించరాదని సీఐ సూచనలు చేశారు. అభ్యర్థులు తప్పనిసరిగా ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఖచ్చితంగా పాటించాలని స్పష్టంగా తెలిపారు.



## సదాశివపేట మున్సిపల్ పరిధిలో దొంగ ఓట్లు తొలగించాలి

**ఇతర గ్రామస్తుల ఓట్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి**
**కాంగ్రెస్ నేతల డిమాండ్**



**సదాశివపేట జనవరి 27(జనం సాక్షి)**
సదాశివపేట మున్సిపల్ పరిధిలో భారీ సంఖ్యలో దొంగ ఓట్లు నమోదయ్యాయని, వీటిపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారులను డిమాండ్ చేశారు. రాబోయే స్థానిక మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఇటీవల ప్రచురితమైన ఓటర్ జాబితాలో స్థానికేతర వ్యక్తుల పేర్లు పెద్ద ఎత్తున నమోదు కావడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని వారు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ...సదాశివపేట మున్సిపాలిటీ పరిధిలో నివాసం లేని ఇతర గ్రామాలకు చెందిన వ్యక్తుల ఓట్లు అక్రమంగా నమోదు కావడం ప్రజాస్వామ్య వ్యవస్థకు తీవ్ర ముప్పుగా మారుతుందని అన్నారు. ఇలాంటి దొంగ ఓట్ల వల్ల స్థానిక ప్రజల అభిప్రాయానికి విలువ లేకుండా పోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. వార్డుల వారీగా దొంగ ఓట్ల వివరాలను కూడా వారు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అనుమానాస్పదంగా నమోదైన ఓట్లపై పూర్తిస్థాయి విచారణ జరిపి, స్థానికేతరుల ఓట్లను తొలగించాలని వారు కోరారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరు, కాంగ్రెస్ నాయకులు శరత్ చంద్ర, గుండు రవి, నాగరాజు గౌడ్, శంకర్ గౌడ్, రాయపాడు రమేష్, బిట్ల ప్రేమ్ కుమార్, భరత్, రహమత్, తన్వీర్, వాజీద్, మజీద్, మోహిన్ పాల్గొన్నారు.

## మరో 8 వార్డులలో బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థులను ప్రకటన



**సదాశివపేట జనవరి 27(జనం సాక్షి)**
మున్సిపల్ ఎన్నికల్లో సదాశివపేట మున్సిపాలిటీపై బిఆర్ఎస్ జెండా ఎగరవేసేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలని మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ లు సపాన్ దేవ్, కార్పొరేషన్ మాజీ చైర్మన్ మఠం బిక్షపతి లు సూచించారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు చీల మల్లన్న అధ్యక్షతన నిర్వహించిన మీడియా నిర్వహించారు. గత రెండు రోజుల క్రితం 11 మంది బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థులను ప్రకటించగా, మంగళవారం మరో 8 వార్డులలో బిఆర్ఎస్ అభ్యర్థులను ప్రకటించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ పార్టీ ఆదేశానుసారం, ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆదేశాలనుసారం సదాశివపేట మున్సిపాలిటీ పరిధిలో 26 వార్డులకు గాను గత రెండు రోజుల క్రితం 11 వార్డులలో బిఆర్ఎస్ అభ్యర్థులను ప్రకటించడం జరిగింద న్నారు. నేడు మరో 8 వార్డులలో బిఆర్ఎస్ అభ్యర్థులను ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముం దు ఇచ్చిన ఆరు గ్యారెంటీలతో పాటు 420 హామీల అమలును ప్రజల వద్దకు తీసుకెళ్లి ఎండగడతామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డు ఇంటింటికి అందజేసి కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ఎండగట్టాలని అభ్యర్థులకు సూచించారు. జరగబోయే మున్సిపా లిటీ ఎన్నికల్లో సంగారెడ్డి నియోజకవర్గంలోని సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీలో బిఆర్ఎస్ జెండా ఎగరవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రకటించిన వార్డుల వివరాలు 2వ వార్డు పాండు నాయక్, 5వ వార్డు రజియా బేగం , 6వ వార్డు నాగుల మానెమ్మ, 10వ వార్డు సాతాని శ్రీశైలం, 15వ వార్డు హసీనా బేగం, 17వ వార్డు కామిల్ అన్సారి,20వ వార్డు ఆకుల మంజుల శివకుమార్, 22వ వార్డు వడ్ల మహేశ్వరి వీరేశం. బిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి పిల్లిగుండ్ల వీరేశం, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పెద్దగొల్ల ఆంజనేయులు, మున్సిపల్ మాజీ కో ఆప్షన్ సభ్యుడు కోడూరు అంజయ్య, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ శ్రీధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ పెద్దగొల్ల శ్రీహరి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింత సాయినాథ్, మైనార్టీ నాయకులు అక్బర్ హుస్సేన్,ఖాజా, కలీం పటేల్, నాయకులు విజయ్,మల్లేశం, ఆకుల శివ, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికలను విజయవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్**




గద్వాల నడిగడ్డ,జనవరి 27(జనం సాక్షి) : గ్రామపంచాయతీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించినట్లే మున్సిపల్ ఎన్నికలను కూడా విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ అన్నారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి హైదరాబాదు నుంచి వీడియో కాన్ఫరెన్సో అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికలతో పోలిస్తే మున్సిపల్ ఎన్నికల్లో ఓటర్ల సంఖ్య కొంచెం తక్కువగా ఉన్నప్పటికీ ఎలాంటి పొరపాట్లకు అవకాశం లేకుండా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. పట్టణ ప్రాంతాల్లో ఓటర్లకు ఎన్నికలపై అవగాహన ఎక్కువగా ఉంటుంది కాబట్టి తప్పిదాలు చోటు చేసుకోకుండా పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియ కొనసాగేలా ఆయా జిల్లాల ఎన్నికల యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలన్నారు. గద్వాల ఐడిఓసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఎస్పీ శ్రీనివాసరావుతో కలిసి వీసీలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ వీసీ అనంతరం జిల్లా ఎన్నికల అధికారులతో మాట్లాడారు. జిల్లాలోని నాలుగు పురపాలికల్లో నామినేషన్ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని ఆదేశించారు. ఎన్నికల నిర్వహణలో ఏమైనా సమస్యలు ఉత్పన్నమైతే ఎప్పటికప్పుడు తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఎన్నికల నిర్వహణపై అన్ని మున్సిపాలిటీల అధికారులతో తరచూ టెలీ,వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో పార్టీల పరంగా పోటీ చేసే అభ్యర్థులకు ఆయా పార్టీల గుర్తులు కేటాయించడం జరుగుతుందని, మిగతా ప్రక్రియ మొత్తం గ్రామపంచాయతీ ఎన్నికల మాదిరే ఉంటుందన్నారు. ఎన్నికల విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బందికి మాస్టర్ శిక్షకులు అవసరమైన సహాయ సహకారాలు అందించనున్నట్లు కలెక్టర్ చెప్పారు. ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా మున్సిపల్ ఎన్నికలను విజయవంతం చేసేందుకు అవసరమైన పోలీస్ బందోబస్తు నియమించనున్నట్లు తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద శాంతి భద్రతల విషయంలో ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహిస్తామని ఎస్పీ పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, జెడ్పి డిప్యూటీ సీఈవో నాగేంద్రం, గద్వాల మున్సిపల్ కమిషనర్ జానకి రామ్‌సాగర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా ఈదమ్మ జాతర



**అమ్మవారికి బోనమెత్తిన మహిళలు**



**కురువొల్ల డోలు. సన్నాయి వాయించగా అంగరంగ వైభవంగా ఈదమ్మ దేవి కళ్యాణం జరిపించిన సర్పంచ్ రామకృష్ణా.**

**అమ్మవారి జాతరకు భారీగా తరలివచ్చిన భక్తజనం**

**మహమ్మదాబాద్ జనవరి26( జనం సాక్షి)** మండల పరిధిలోని వెంకట్ రెడ్డి పల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ కుమ్మరి రామకృష్ణ ఆధ్వర్యంలో ఈదమ్మ జాతర అంగరంగ వైభవంగా జరిగింది.కురువోల్లు డోలు సన్నాయి వాయించగా అంగరంగ వైభవంగా ఈదమ్మ దేవి కళ్యాణం జరిపించిన గ్రామ సర్పంచ్ రామకృష్ణా. జాతరకు భారీగా తరలివచ్చిన భక్త జనం అమ్మవారికి బోనమెత్తి మొక్కులు తీర్చుకున్న మహిళలు.పల్లెల్లో జరిగే జాతర అంటే ఇది అనే విధంగా జాతర జరిగింది. జాతరకుగుంపులు గుంపులు జనం తరలివచ్చారు. జాతరలో పిల్లల చప్పుడు చేస్తూ ఆనందంగా మురిసిపోయారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కుమ్మరి రామకృష్ణ మాట్లాడుతూ. మా పల్లెలో కొన్ని సంవత్సరాల నుంచి ఈదమ్మ జాతర అంగరంగ వైభవంగా జరుగుతుందని అన్నారు.ఈదమ్మ దేవిని మా పల్లెలో గ్రామ ప్రజలు తాత ముత్తాతల నుంచి మొక్కుతున్నామని ఈ గుడిని ప్రజలందరూ కలిసి నిర్మించారని అన్నారు.జాతర మా పల్లెల్లో తాత ముత్తాతల నుంచి జరుగుతుందని అన్నారు.ఈ తల్లి దీవెనల వల్ల మా గ్రామంలో పంటలు బాగా పండి పిల్లాపాపలతో కుటుంబ సభ్యులందరూ ఆనందంగా ఉండాలని దేవి ఆశీర్వదించాలని ఈదమ్మని కోరేమని అన్నారు. ఈదమ్మ జాతరని వచ్చే సంవత్సరం ఇంకా భారీ మొత్తంలో జరిగేలా చేస్తానని గ్రామ సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చెంగలి చందన శేఖర్.సర్పంచ్ కుమ్మరి రామకృష్ణ. యం శేఖర్ రెడ్డి. కుమ్మరి శంకరయ్య. మాజీ సర్పంచ్ కుమ్మరి రాములు కురువ మల్లయ్య.బసిరెడ్డి. మహిళలు.గ్రామస్తులు. గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

**ప్రతి ఏటా జాతర ఘనంగా జరిపిస్తాం**



అమ్మవారి జాతరను ప్రతి ఏటా ఘనంగా జరిపిస్తాం. అమ్మవారిని మా ఇంటి దేవతగా పూజిస్తాం. దర్శనానికి వచ్చిన భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తాం.

**– వెంకట్ రెడ్డి పల్లి గ్రామ సర్పంచ్ కుమ్మరి రామకృష్ణ.**

## తాగునీటి సమస్యను పరిష్కరించండి

**అధికారులను విన్నవించిన గ్రామస్తులు**



**న్యాల్ కల్, జనవరి 27, (జనం సాక్షి) :** త్వరలో రానున్న వేసవి, నిలిచి పోనున్న మిషన్ భగీరథ నీటి సరఫరా సమస్యలను గుర్తించి అత్యవసర మైన చోట్ల చిన్నపాటి ట్యాంకులు, బోరు బావులను ఏర్పాటు చేసి త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. కలెక్టర్ ఆదేశం మేరకు మంగళవారం మండల నీటిపారుదల శాఖ ఏఈ అంగత్ కుమార్, ఎంపీఓ సౌజన్య, తదితరులు మండలంలోని చినిగేపల్లి, ముంగి, న్యాల్ కల్, తాటిపల్లి, టేకూర్, మల్గి, రత్నాపూర్ గ్రామాల్లో త్రాగునీటి సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఆయా గ్రామాలకు చెందిన గ్రామ సర్పంచులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, త్రాగునీటి సరఫరా చేసే కార్మికులతో సమావేశమై చర్చించారు. వేసవిలో త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా తీసుకోవాల్సిన పలు జాగ్రత్తలపై అధికారుల బృందం స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులకు వివరించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాలకు చెందిన సర్పంచులు, ఉప సర్పంచ్ లు, వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, అధికార, విపక్ష పార్టీలకు చెందిన శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కసిరెడ్డి సహకారంతో సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

**వెల్దండ జనవరి 27 ( జనంసాక్షి ) :** సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేసమల్ల కృష్ణ అన్నారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మంజూరైన చెక్కును మంగళవారం పోలే యాదయ్య కు మంజూరైన రూ. 23 వేల రూపాయల చెక్కు కేసమల్ల కృష్ణ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చెన్నోజు ప్రసాద్ చారి, వార్డు సభ్యులు శ్రీధర్ గౌడ్, జక్కుల మల్లేష్ యాదవ్, నిరంజన్, అంజయ్య, యాదయ్య, వెంకటయ్య, అంజి, గ్రామ యువ తదితరులు పాల్గొన్నారు.





## అంగన్వాడి చిన్నారులకు విద్య సామాగ్రి పంపిణి

**చేర్యాల (జనంసాక్షి) జనవరి 27 :** చేర్యాల మండలంలోని చిట్యాల గ్రామంలో అంగన్వాడి సెంటర్ 2లో లకుడబోయిన కిషోర్(కానిస్టేబుల్) విద్యార్థుల అవసరాలు దృశ్య పలకలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సెంటర్ 2 టీచర్ సార్ల కనుకవ్వ, లకుడ బోయిన కనుకవ్వ, విద్యార్థుల తల్లిదండ్రులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు స్మార్ట్ టీవీ బహుకరించిన సర్పంచ్ నరేష్ రెడ్డి



**నంగునూర్ జనవరి26( జనం సాక్షి)** గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని నంగునూరు మండలం మైసంపల్లి ప్రభుత్వ పాఠశాలకు సోమవారం రోజు డిజిటల్ క్లాసుల నిమిత్తం స్మార్ట్ టీవీని గ్రామ సర్పంచ్ సోమిరెడ్డి నరేష్ రెడ్డి అందించారు. అనంతరం ఈ కార్యక్రమంలో సర్పంచ్ సోమిరెడ్డి నరేష్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాల కావలసిన సౌకర్యాలు అన్ని అన్నీ కూడా కల్పిస్తానని, విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని , ప్రతి ఒక్కరు కూడా ప్రభుత్వం పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు , గ్రామపంచాయతీ పాలకవర్గం, గ్రామ పెద్దలు, ప్రజలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సూపర్డెంట్ కుసన్మానం

**మల్దకల్ జనవరి 27 (జనంసాక్షి)**మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఇటీవల మండల పంచాయతీ అధికారిగా పనిచేసి కేటీ దొడ్డి మండలం సూపర్డెంట్ గా టి. రాజశేఖర్ పనిచేస్తున్నాడు. ఈనెల 30వ తేదీన పదవి విరమణ చేయనున్న సందర్భంగా ముందస్తుగా మల్దకల్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది గ్రామపంచాయతీ కార్యదర్శులు కలిసి సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. రాజశేఖర్ కు పూలమాల శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆంజనేయరెడ్డి,ఎంపీఓ షేక్ భాష,సూపర్డెంట్ పెద్ద నరసన్న,సీనియర్ అసిస్టెంట్ సూర్య ప్రకాష్ రెడ్డి,రెహమాన్, పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## గుండెపోటుతో వాటర్ మాన్ మృతి

మల్దకల్ జనవరి 27 (జనంసాక్షి)



జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం మేకలసోంపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో వాటర్ మ్యాన్ పనిచేస్తున్న కురువ బిస్కెట్ ఆంజనేయులు (58) అనే వ్యక్తి గుండెపోటుతో మంగళవారం తెల్లవారు జామునమృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. గత 20 సంవత్సరాల నుండి గ్రామపంచాయతీలో వాటర్ మ్యాన్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. తెల్లవారుజామున కొళాయిలు విడిచి వస్తుండగా అక్కడికక్కడే మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. మృతునికి భార్యసరోజతో పాటు ఇద్దరు కూతుకు ,,కొడుకు ఉన్నారు. ఈయనమృతి పట్ల గ్రామస్తులు,నాయకులు తదితరులు సంతాపం తెలిపారు.మృతుని కుటుంబానికి గ్రామపంచాయతీ తరుపున 10 వేలు,సర్పంచ్, ఉప సర్పంచ్ కలిసి 10వేలు,మాజీ ఎంపీటీసీ 5 వేలు ఆర్థిక సాయం అందజేశారు.

## డివిజన్ల అభివృద్ధికి సంపూర్ణ సహకారం



అమీన్పూర్, జనవరి 27(జనం సాక్షి)

సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం భారతి నగర్, రామచంద్రాపురం డివిజన్ల పరిధిలో రూ.5.65 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి. బల్దియా పరిధిలోని డివిజన్ల అభివృద్ధికి సంపూర్ణ సహకార అందిస్తున్నామని తెలిపారు. హాజరైన స్థానిక కార్పొరేటర్లు సింధు ఆదర్శ్ రెడ్డి, పుష్ప నగేష్, అమీన్పూర్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, డిఈ వెంకటరమణ, మాజీ కార్పొరేటర్ అంజయ్య, సీనియర్ నాయకులు పరమేష్ యాదవ్, ఐలేష్ యాదవ్, ప్రమోద్ గౌడ్, ఆయా కాలనీల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు.

## సీఎంఆర్ హాస్పిటల్ వారి ఉచిత వైద్య శిబిరం



చిన్న శంకరంపేట జనవరి 27 (జనం సాక్షి) మండలంలోని గజగట్లపల్లి గ్రామంలో సిఎంఆర్ హాస్పిటల్ కండ్లకో య్య హాస్పిటల్ డాక్టర్లు మంగళవారం రోజు ఉచితంగా వైద్యం చేశారు. ఉదయం నుండి సాయంత్రం వరకు చూడడం జరిగింది. డాక్టర్ వైష్ణవి, డాక్టర్ శ్రీకాంత్, మార్కెటింగ్ మేనేజర్ దుర్గాప్రసాద్, మార్కెటింగ్ కోఆర్డినేటర్ డినేటర్ రాజు, హాస్పిటల్ సిబ్బంది నర్సులు పాల్గొన్నారు. అవసరమైన వారికి ఫ్రీ ఆపరేషన్లు చేస్తామని తెలియజేయడమైనది. అవసరమైన వారికి ఉచిత మందులు ఇవ్వడం జరిగింది. ఎలాంటి సమస్యకైనా ఈ క్యాంపు ద్వారా చూయించుకున్న వారు వచ్చి మా హాస్పిటల్లో ఫ్రీగా ట్రీట్మెంట్ చేయించుకో వాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ సంతోశ్ సర్పంచ్ నాగభూషణం జనం సాక్షి రిపోర్టర్ యాదగిరి, రిపోర్టర్ సురేష్ గౌడ్ గ్రామస్తులు పాల్గొన్నారు.



# మున్సిపల్ ఎన్నికలకు షెడ్యూల్



పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. 80 వార్డులకు గాను 6 ఎస్.ఎస్.టి., ఎఫ్.ఎస్.టి బృందాలను ఇప్పటికే సిద్ధం చేసినట్లు తెలిపారు. పోలీస్ శాఖ సహకారంతో అత్యంత పకడ్బందీగా ఎన్నికల నియమ నిబంధన మేరకు పారదర్శకంగా ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. జిల్లా ఎస్పీ డి. సునీత రెడ్డి మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికల్లో చేపట్టిన కట్టుదిట్టమైన భద్రతనే మున్సిపల్ ఎన్నికల్లోనూ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య వనపర్తి మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు డిపిఓ రఘునాథ్ రెడ్డి మిగతా మున్సిపాలిటీల కమిషనర్లు సిపిఓ హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అతివేగం వద్దు... ప్రాణాలు ముద్దు...

మానవపాడు, జనవరి 27(జనం సాక్షి)




రోడ్డు ప్రమాదాలను తగ్గించి, జీవన భద్రతను పెంపొందించడమే జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు లక్ష్యమని ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని, వాహనాలు అతివేగం వద్దని, ప్రాణాలు ముద్దు అని యంబిఐ రాజు అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు సందర్భంగా గ్రామ సర్పంచ్ రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో, మంగళవారం మానవపాడులో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వాహనదారులు హెల్మెట్ తప్పనిసరి ధరించాలని, ఎటువంటి వాహనాలైనా అతివేగంగా వెళ్ళవద్దని సూచించారు. కార్లలో ప్రయాణిస్తున్నప్పుడు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని పేర్కొన్నారు. గ్రామంలోని అంగన్వాడీ వర్కర్లు, యువకులు, ఆటో డ్రైవర్లు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో సాయిబాబా, నాగశేసి, ఖలీం, పరమేష్ నాయుడు, మధు, శ్రీను, మహేష్, తదితరులు పాల్గొన్నారు

# నెల్లికొండ గ్రామ రైతులకు ప్రొసీడింగ్స్ అందజేసిన నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే



నాగర్ కర్నూల్ జనవరి 27 (జనంసాక్షి):

నాగర్ కర్నూల్ పట్టణం నెల్లికొండ గ్రామ రైతులకు గత కొన్ని సంవత్సరాలుగా పట్టాదారు పాస్ పుస్తకాలు లేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా ఎమ్మెల్యే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వారికి త్వరితగతిన పట్టాదారు పాస్ పుస్తకాలు అందే విధంగా చర్యలు తీసుకొని వాటికి సంబంధించిన ప్రొసీడింగ్స్ ను మంగళవారం నాడు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు ఎమ్మెల్యే చేతుల మీదుగా 28 మంది రైతులకు అందజేయడం జరిగింది. మిగతా రైతులకు కూడా తొందరలోనే పట్టాదారు పాస్ పుస్తకాలు అందే విధంగా చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే వారికి చెప్పడం జరిగింది. ఎన్నో ఏండ్లుగా పెండింగ్లో ఉన్న సమస్యను పరిష్కరించినందుకు నెల్లికొండ గ్రామ రైతులు ఎమ్మెల్యే కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట ఆ గ్రామ రైతులు పట్టణ కాంగ్రెస్ శ్రేణులు పాల్గొనడం జరిగింది.





## పెండింగ్ వేతనాలు చెల్లించాలని వినతి పత్రం

**ఈ- పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి**

వెల్దండ జనవరి 27 ( జనంసాక్షి ) :

ఈ- పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు జిల్లా పంచాయతీ అధికారికి ,జిల్లా కంప్యూటర్ ఆపరేటర్ల ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. నాగర్ కర్నూల్ జిల్లా పంచాయ వ్యాప్తంగా ఉన్న 53 మంది ఈ కంప్యూటర్ల ఉద్యోగులకు మూడు నెలల వేతనాలు చెల్లించాలని - ఈ -జిల్లా ఇంచార్జ్ పంచాయతీ అధికారికి వినతి పత్రం అందజేశారు.సందర్భంగా వెల్దండ పంచాయతీరాజ్ సంఘం నాయకులు చలిచీమల శ్రీకాంత్ మాట్లాడుతూ.. మూడు నెలల నుండి వేతనాలు వేతనాలు అందరికీ రాకపోవడంతో కుటుంబ పోషణ భారంగా ఉందని ఆయన పేర్కొన్నారు. జిల్లాస్థాయి అధికారులు తక్షణమే స్పందించి పెండింగ్ వేతనాలను విడుదల చేసి మా కుటుంబాలను ఆదుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, మండల కార్యాలయంలోని కంప్యూటర్ ఆపరేటర్లు రాజేందర్, నరేష్ జిల్లాలోని కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.



# ఒక తల్లి చెప్పే మాటే కుటుంబ ప్రాణాలకు కవచం





## జిల్లా ఎస్పీ సునిత రెడ్డి

## అలైవ్--అరైవ్' కార్యక్రమంలో భాగంగా 10వ రోజు అవగాహన కార్యక్రమం

## స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులకు రోడ్డు భద్రతపై అవగాహన

## 65 హెల్మెట్లు పంపిణీ చేసిన అయ్యప్ప రెడ్డి మెమోరియల్ ఫౌండేషన్

## పాత్రికేయులు, పోలీసులకు, మహిళలకు హెల్మెట్ల పంపిణీ

**వనపర్తి బ్యూరో జనవరి27 జనంసాక్షి**

రోడ్డు ప్రమాదాల నివారణలో మహిళల భాగస్వామ్యం అత్యంత కీలకమని వనపర్తి జిల్లా ఎస్పీ సునిత రెడ్డి అన్నారు.

రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "అలైవ్ -- అరైవ్" కార్యక్రమంలో భాగంగా 10వ రోజు మంగళవారం ఉదయం పెద్దమందడి మండల కేంద్రంలోని రైతువేదికలో, అయ్యప్ప రెడ్డి మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మహిళలు, పాత్రికేయులు, పోలీసులకు హెల్మెట్ ప్రాముఖ్యత ,రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు.

అనంతరం అయ్యప్ప రెడ్డి మెమోరియల్ ఫౌండేషన్ వారి సహకారంతో 65 హెల్మెట్లను పాత్రికేయులు, పోలీస్ సిబ్బంది, మహిళలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కుటుంబంలో పిల్లలు, భర్తలు, అన్నదమ్ములు సురక్షితంగా ఇంటికి చేరాలంటే మహిళలు వారికి హెల్మెట్ వినియోగంపై నిరంతరం గుర్తుచేయాలన్నారు

హెల్మెట్ ధరించడం చట్టబద్ధమైన నిబంధన మాత్రమే కాకుండా, కుటుంబ ఆనందాన్ని కాపాడే భద్రతా కవచమని మహిళలు స్వయం సహాయక సంఘాల ద్వారా గ్రామస్థాయిలో రోడ్డు భద్రత సందేశాన్ని విస్తరించాలని, తమ కుటుంబాలతో పాటు సమాజాన్ని కూడా ప్రమాదాల నుంచి రక్షించాలన్నారు.

అమ్మ మాటలోనే భద్రత ఉంది భార్య సూచనలోనే భర్త జీవితం ఉంది పిల్లల చిరునవ్వుల కోసం హెల్మెట్ తప్పనిసరని హెల్మెట్ ధరించమని అడగడం హెల్మెట్ ధరించకుండా వెళ్లనివ్వడం ప్రమాదమని. రెండు చక్రాల వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, అది చట్టపరమైన నిబంధన మాత్రమే కాకుండా కుటుంబ ప్రాణాలను కాపాడే భద్రతా కవచమని అన్నారు. నేరాలను నియంత్రించడంలో నిందితులను గుర్తించడంలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని వనపర్తి జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, అన్నారు. పెద్దమందడి మండలం గ్రామంలో గ్రామస్తుల సహకారంతో ప్రధాన చౌరస్తాల్లో ఏర్పాటు చేసిన10 అధునాతన సీసీ కెమెరాలను పెద్దమందడి మండలం వెల్టూర్ గ్రామపంచాయతీ కార్యాలయం భవనంలో ఏర్పాటు చేసిన 10 సీసీ కెమెరాలను వనపర్తి ఎస్పీ, సునిత రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని, సీసీ కెమెరాలు 24 గంటల నిరంతరం పనిచేస్తాయని తెలిపారు. జిల్లాలో నేరాల అదుపు చేయడానికి పోలీసులతోపాటు ప్రజలను, గ్రామస్తులను భాగస్వామ్యం చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ప్రస్తుతం అధునాతన టెక్నాలజీ అందుబాటులో ఉన్నందున ప్రతి ఒక్కరు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అందుకు గ్రామస్తులు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని పోలీసుల సహకారంతో వెల్టూర్ గ్రామంలోనే కాకుండా ఈ పెద్దమందడి మండలంలో మొత్తం సీసీ కెమెరాలు ఏర్పాటుకు ప్రతి ఒక్కరి సహకారం అవసరమని తెలిపారు.

జిల్లాలో నేరాలు నిర్మూలించడానికి, ఎలాంటి అల్లర్లు జరిగిన సీసీ కెమెరాల ద్వారా గుర్తించి నిందితులను అరెస్టు చేయడం జరుగుతుందని వెల్టూర్ నుండి కాకుండా వనపర్తి కమాండ్ కంట్రోల్ నుండి వీక్షించడం జరుగుతుంది అని తెలిపారు. కావున ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో అధునాతన సీసీ కెమెరాలు ఏర్పాటుకు ముందుకు వచ్చిన గ్రామస్తులను ఎస్పీ గారు అభినందించి వారిని ఘనంగా సన్మానించడం జరిగింది. వీరిని ఆదర్శంగా తీసుకొని జిల్లాలో ప్రతి ఒక్కరూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

తమ తమ నివాస ప్రదేశాల్లో అర్ధరాత్రి వేళల్లో ఎవరైనా వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే పోలీసువారికి సమాచారం అందించాలని కోరారు. తెల్లవారుజామున ఇండ్ల ముందు వాకిలి శుభ్రం చేసేటప్పుడు,రోడ్లపై వాకింగ్ చేసే సమయాల్లో బంగారు ఆభరణాలను ధరించరాదని సూచించారు. ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని,సీసీ కెమెరాల వల్ల భద్రతా ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు. దొంగతనాల నివారణకు,రోడ్డు ప్రమాదాల్లో వాహనాలను గుర్తించేందుకు సీసీ కెమెరాలు పోలీసు వారికి ఎంతో ఉపయోగపడుతు న్నాయని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తకోట సీఐ, రాంబాబు, పెద్దమందడి ఎస్సై,జలంధర్ రెడ్డి, వెల్టూర్ సర్పంచ్, అశోక్, మాజీ సర్పంచ్, బాలచంద్రయ్య, మాజీ వైస్ ఎంపీపీ, సాక వెంకటయ్య, గ్రామ రైతు కమిటీ సంఘం నాయకులు, గ్రామస్తులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ నిర్మాణాలకు పాల్పడే వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలి

**- గద్వాల కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి సరిత**

**గద్వాల నడిగడ్డ, జనవరి 27(జనం సాక్షి):** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని మార్కెట్ యార్డ్ కాంపౌండ్ వాల్?ను అక్రమంగా కూల్చివేయడంపై మాజీ జడ్పీ చైర్‌పర్సన్, గద్వాల కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి సరిత తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంగళవారం ఆమె కూల్చివేత జరిగిన ప్రదేశాన్ని స్వయంగా పరిశీలించి, మార్కెట్ సెక్రటరీ తో పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేస్తూ, సొంత లాభం కోసం అక్రమ నిర్మాణాలకు తెరలేపడంపై ఆమె అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సరిత మాట్లాడుతూ మార్కెట్ యార్డ్ కాంపౌండ్ గోడను కూల్చివేసి, అక్కడ కొత్తగా షాపుల నిర్మాణానికి ప్రయత్నిస్తున్న వారిపై తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. అధికారుల అనుమతి లేకుండా అక్రమంగా గోడ కూల్చివేస్తున్నా అధికారులు ఎందుకు మౌనంగా ఉన్నారని ఆమె ప్రశ్నించారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, ఇప్పటికైనా స్పందించి అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలని సూచించారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మండల నాయకులు, సర్పంచులు, యువజన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,తదితలు పాల్గొన్నారు.

# ఫోరమ్ అధ్యక్షుడిగా .. నీరుడి వెంకటేశం



**పాపన్నపేట, జనవరి 27 (జనంసాక్షి) :** పాపన్నపేట మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడిగా నీరుడి వెంకటేశం ఎన్నికయ్యారు. మండల పరిధి లోని అబ్లాపూర్ గ్రామం నుండి సర్పంచ్‌గా గెలుపొందారు. ఈసందర్భంగా హస్తం శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు.

# జనంసాక్షి పత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ అందజేత

బాలనగర్, జనవరి 27 (జనంసాక్షి) : జనంసాక్షి తెలుగు దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం జడ్చర్ల నియోజకవర్గ కార్మిక విభాగం అధ్యక్షులు, బిఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ యాదవ్, సిల్వర్ మర్చంట్ యజమాని దస్తగిరి షాప్‌లో బాబా ఫక్రుద్దీన్, మహమ్మద్ రహన్ కు జనంసాక్షి ప్రతినిధి అహ్మద్ అందజేశారు.

# అక్రమ చేపల చెరువుల నిర్మాణంలో జెసిబి, హిటాచీలు రాత్రిరాత్రికి పరార్



చెప్పడంతో అక్కడినుండి జెసిబి, హిటాచీలు పరారైనట్లు తెలుస్తుంది. ఆదివారం వరకు ఉన్న జెసిబి, హిటాచీలు రాత్రికి రాత్రి మాయం మాయమైన విషయం గ్రామస్తులు తహసిల్దార్ ను అడగగా దానికి సంబంధించిన జెసిబి, హిటాచిల నంబర్లను,గ్రామ శివారులోని 349,350, 351 సర్వే నెంబర్లలో మొత్తము 14 ఎకరాల 31 ఇది ప్రభుత్వ భూమి అని,అదేవిధంగా నీటి మునక భూముల్లోనే చేపల చెరువులు వేశారని నివేదికను జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్,ఆర్డిఓ,ఇరిగేషన్ డిపార్ట్మెంట్ కి పంపాను అని చెబుతున్నట్లు గ్రామస్తులు తెలిపారు.నీటిమనక భూముల్లోనే చేపల చెరువులు ఉన్నాయి వాటి సంగతేమిటి,వాటిపై మిగతా 150 ఎకరాల సంగతేమిటి తవ్విన చెరువుల గుంతలు ఎవరు పూడ్చాలి, హిటాచీలు వెళ్ళిపోతే వాటి సంగతి ఏమిటి రైతులు అన్యాయమైపోతున్నాని,వాటిని పూడ్చకపోతే మా బ్రతుకులు బొగ్గులవుతాయనీ తాసిల్దార్ దగ్గర మొరపెట్టుకుంటే పై అధికారులకు నివేదిక పంపించాము నివేదిక ఆధారంగా వారు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సి వస్తుందని తాసిల్దార్ పైఅధికారులపై సమస్యను తోచి వేసినట్లు తెలుస్తుందని గ్రామ ప్రజలన్నారు. దీనిపైన తక్షణమే చర్య తీసుకుని చెరువులు చదును చేయవలసిందిగా కలెక్టర్ ను ప్రార్థిస్తున్నామనీ ఈ సందర్భంగా గ్రామ ప్రజలు అన్నారు.జిల్లా ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారు వేచి చూడాల్సి వస్తుందని గ్రామ ప్రజలు అన్నారు.



## కాంగ్రెస్ 6 గ్యారెంటీల పేరుతో మోసం

**- వనపర్తి మున్సిపాలిటీ ఇన్‌చార్జి బొక్క బాల్ రెడ్డి**

**వనపర్తి బ్యూరో జనవరి 27 జనంసాక్షి**

కాంగ్రెస్ 6 గ్యారెంటీల పేరుతో ప్రజల ను మోసం చేసిందని,బిఆర్ఎస్ కేంద్రంలో, రాష్ట్రంలో లేదని, అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని,వనపర్తి మున్సి పాలిటీ ఇన్‌చార్జి బొక్క బాల్ రెడ్డి అన్నారు.వనపర్తి పట్టణంలోని లక్ష్మీ కృష్ణ గార్డెన్స్‌లో జరిగిన కార్యక్రమంలో వనపర్తి మున్సిపాలిటీ ఇన్?చార్జిగా ముఖ్య అతిథిగా బొక్క బాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొక్క బాల్ రెడ్డి మాట్లా డుతూ కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీల పేరుతో ప్రజలను మభ్యపెడుతోందని, బిఆర్ఎస్ పాలనలో కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ అభివృద్ధి శూన్యమని తీవ్రంగా విమర్శించారు. బీజేపీ పాలనలోనే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని, వనపర్తి మున్సిపాలిటీని బీజేపీ కైవాసం దిశగా తీసుకెళ్లేందుకు అందరూ ఐక్యం గా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారం, మౌలిక వసతుల అభివృద్ధే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ వనపర్తి జిల్లా అధ్యక్షులు డి నారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యంగారి ప్రభాకర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి, బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీశైలం, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు, శ్రీనివాస్ గౌడ్ ,కల్పన సంస్థానత కార్యదర్శి కేతూరి బుడ్డన్న, బిజెపి కార్యదర్శి సరోజ, కవిత బిజెపి జిల్లా మీడియా కన్వీనర్ గజరాజుల తిరుమలేష్, బిజెపి పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్ ,33వాళ్లు పోటీపడే బిజెపి అభ్యర్థులు నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఫోరమ్ అధ్యక్షుడిగా .. నీరుడి వెంకటేశం



**పాపన్నపేట, జనవరి 27 (జనంసాక్షి) :**
పాపన్నపేట మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడిగా నీరుడి వేంకటేశం ఎన్నికయ్యారు. మండల పరిధి లోని అబ్లాపూర్ గ్రామం నుండి సర్పంచ్‌గా గెలుపొందారు. ఈసందర్భంగా హస్తం శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు.

## అక్రమ నిర్మాణాలకు పాల్పడే వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలి

**- కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సరితా తిరుపతయ్య**

**గద్వాల టౌన్ జనవరి 27 జనంసాక్షి**

జోగులాంబ గద్వాల్ జిల్లా కేంద్రంలోని మార్కెట్ యార్డ్ కాంపౌండ్ వాల్?ను అక్రమంగా కూల్చివేయడంపై మాజీ జడ్పీ ఛైర్‌పర్సన్ సరితా తిరుపతయ్య తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంగళవారం ఆమె కూల్చివేత జరిగిన ప్రదేశాన్ని పరిశీలించి,మార్కెట్ సెక్రటరీతో పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేస్తూ సొంత లాభం కోసం అక్రమ నిర్మాణాలకు తెరలేప డంపై ఆమె అభ్యంతరం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మార్కెట్ యార్డ్ కాంపౌండ్ గోడను కూల్చివేసి,అక్కడ కొత్తగా షాపుల నిర్మాణా నికి ప్రయత్నిస్తున్న వారిపై తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. అధికారుల అనుమతి లేకుండా అక్రమంగా గోడ కూల్చి వేస్తున్నా అధికారులు ఎందుకు మౌనంగా ఉన్నారని ఆమె ప్రశ్నించారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఇప్పటికైనా స్పందించి అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మండల నాయకులు,సర్పంచులు,యువజన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# శ్రీరంగాపూర్ పర్యాటక ఆధ్యాత్మిక కేంద్రంకు ఆర్టీసీ బస్సును పునరుద్ధరించాలి

**ఆర్టీసీ బస్సు భవన్ మేనేజింగ్ డైరెక్టర్ వై నాగిరెడ్డికి వినతిపత్రం అందజేసిన మాజీ జడ్పిటిసి రాజేంద్రప్రసాద్ యాదవ్ ..**

**శ్రీరంగాపూర్ జనవరి 27 జనం సాక్షి.**

శ్రీరంగాపూర్ మండల లో దీర్ఘకాళికంగా నెలకొన్న రవాణా సమస్యను మీ దృష్టికి తీసుకురావడంకోసం ఈ లేఖ రాస్తున్నానని ఇక్కడ సుమారు 500 సంవత్సరాల చరిత్ర కలిగిన స్వయంభు శ్రీ రంగనాయక స్వామి దేవాలయం ఉంది, రాజీవ్ బీమా ఎత్తిపోతల పథకం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ మధ్యలోనే కొలువైన ఉన్న శ్రీ ఆలయము ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలంలో నుండే ఎంతో ప్రసిద్ధి చెందింది. ఈ క్షేత్రానికి వివిధ రాష్ట్రాల నుండి వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు మరియు పర్యాటకులు వస్తుంటారు. గతంలో రాష్ట్రస్థాయి ఆర్టీసీ అధికారులు రీజినల్ మేనేజర్లు మరియు డిపో మేనేజర్లకు అనేక విన్నపాలు చేసినప్పటికీ ఎటువంటి చైత్ర సాయి పరిశీలన గాని చర్యగాన్ని చేపట్టలేదు. గత ప్రభుత్వానికి వనపర్తి జిల్లాలో ఏకైక ప్రతిపక్ష జడ్పిటిసి సభ్యునిగా నేను బస్ స్టేషన్ మరియు రవాణా సౌకర్యం కోసం పదేపదే ఎన్నో వినతి పత్రాలను అభ్యర్థులను సమర్పించిన నిర్లక్ష్యం చేయబడ్డాయి. హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారి ఉన్న పెబ్బేరు నుండి శ్రీరంగాపూర్ మండల కేంద్రానికి 10 కిలోమీటర్ల దూరంలో ఉంది. కావున మీరు వ్యక్తిగతంగా ఈ ఈ ప్రాంతానికి సందర్శించి స్థానిక ప్రజలు మరియు భక్తుల న్యాయం చేసేలా ఈ కింది సమస్యను పరిష్కరించాలని కోరుతున్నాము. శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో బస్ స్టేషన్ నిర్మాణానికి నిధులు కేటాయించాలి ,దీనికి కావలసిన స్థలము ఇప్పటికే అందుబాటులో ఉంది. హైదరాబాద్ కనెక్టివిటీ కొల్లాపూర్ నుండి శ్రీరంగాపూర్ మండల కేంద్రం మీదుగా హైదరాబాద్కు బస్సు సర్వీస్ లో నడపాలి. జిల్లా కేంద్రానికి



కనెక్టివిటీకి కొల్లాపూర్ నుండి శ్రీరంగాపూర్ మండల కేంద్రం మీదుగా జిల్లా కేంద్రమైన వనపర్తికి బస్సు సౌకర్యం కల్పించాలి. మరియు గ్రామీణ రవాణా రోడ్డు కొల్లాపూర్ నుండి ఈ విపన్గండ్ల రంగవరము మరియు నాగసాని పల్లె మీదుగా వనపర్తికి బస్సు సౌకర్యం ప్రారంభించాలీ. సెటిల్ సర్వీసులను వనపర్తి నుండి రాయినపల్లి నాగరాల సెంటర్ 2 అండ్ 3 మీదుగా పెబ్బేరుకు అలాగే శ్రీరంగాపూర్ నుండి పెబ్బేరుకు సెటిల్ సర్వీసును ఏర్పాటు చేయాలి. గ్రామీణ రవాణా రోడ్డు టు బుసిరెడ్డిపల్లి నుండి నాగరాళ్ల సెంటర్ వన్ మీదుగా జిల్లా కేంద్రము వనపర్తికి బస్సు సౌకర్యం కల్పించాలి. పైన పేర్కొన్న అంశాలను సానుకూలంగా పరిశీలించి ఎంతో కాలంలో పెండింగ్ ఉన్నాయి సమస్యను పరిష్కరించడానికి తగు చర్యలు తీసుకొని మా సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని మాజీ జడ్పిటిసి రాజేందర్ ప్రసాద్ యాదవ్ ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ వై నాగిరెడ్డిని కోరారు.

# కార్పొరేట్ల కోసమే విద్యుత్ సవరణ చట్టం



**స్మార్ట్ మీటర్లతో రైతన్నలపై తీవ్ర భారం**

**కరెంటు బిల్లులు పెరిగే ప్రమాదం ఉన్నది**

**మోడీ ప్రభుత్వ విధానాలను**

**పోరాటాలతోనే వెనక్కి కొట్టగలం**

**12న తలపెట్టిన సార్వత్రిక సమ్మెను**

**జయప్రదం చేయండి : రైతు సంఘం**

**జిల్లా ఉపాధ్యక్షులు గొల్లపల్లి జయరాజు**

**సంగారెడ్డి టౌన్ జనవరి 27 (జనం సాక్షి)**

విద్యుత్ను ప్రయివేటుపరం చేసి కార్పొరేట్లకు అప్పగించేందుకే మోడీ సర్కారు విద్యుత్ సవరణ చట్టాన్ని తీసుకొచ్చిందని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గొల్లపల్లి జయరాజు అన్నారు. మంగళవారం సంగారెడ్డి కేకే భవన్ లో జరిగిన రైతు సంగం జిల్లా కమిటీ సమావేశంలో మాట్లాడుతూ స్మార్టీమీటర్లతో రైతన్నలపై తీవ్ర ప్రభావం పడుతుందనీ, వేలాది రూపాయల కరెంటు బిల్లులు వచ్చే ప్రమాదముందని అన్నారు. కార్పొరేట్ల లాభాలు పెంచేందుకే విత్తన చట్టాన్ని తీసుకొస్తున్నదనీ, కార్మికుల హక్కులను కాలరాసేలా లేబర్కోడ్లు ఉన్నాయని అన్నారు.మోడీ ప్రభుత్వం తీసుకొస్తున్న ఇలాంటి విధానాలపై పోరాటాలే మార్గమని ప్రకటించారు. రైతు, కార్మిక, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఫిబ్రవరి 12న తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.. మోడీ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు రైతులను తీవ్ర సంక్షోభంలోకి నెట్టేలా ఉన్నాయనీ, ఆ నిర్ణయాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా పోరాటాలు జరుగుతున్నాయని చెప్పారు. మహారాష్ట్రలోని పాలఘాట్ జిల్లాలో చెరోటి నుంచి ఆ జిల్లా కలెక్టరేట్ వరకు 55 కిలో మీటర్లు వేలాది మంది రైతులు, గిరిజనులు, మహిళలు ప్రదర్శనగా వెళ్లారనీ, నాసిక్ నుంచి ముంబై వరకు లాంగ్ మార్చ్ ప్రారంభమైందని తెలిపారు. పాలఘాట్ ప్రదర్శన ద్వారా కొన్ని హక్కులు సాధించుకోగలిగామన్నారు. 2014 నుంచి 2026 వరకు దాదాపు ఐదు లక్షల మంది రైతులు, వ్యవసాయ కార్మికులు, వలస కార్మికులు మనదేశంలో ఆత్మహత్యలు చేసుకున్నారని గుర్తుచేశారు. ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడానికే వీబీజీఆర్‌ఎమ్జీని కేంద్రం తీసుకొచ్చిందని విమర్శించారు. ఇందులో 40 శాతం నిధులను ఖర్చుచేస్తే కేంద్రం మిగతా నిధులను విడుదల చేస్తుందని మెలికపెట్టి కూర్చోవడమంటే ఆ చట్టాన్ని నిర్వీర్యం చేయడమేనని చెప్పారు. ఇప్పటికే రాష్ట్రాల ఆర్థిక వనరులను కేంద్ర ప్రభుత్వం దెబ్బతీసిందనీ, ఆ నిధులను ఎక్కడ నుంచి సమకూర్చుకుంటా యని ప్రశ్నించారు. ఈ చట్టానికి వ్యతిరేకంగా వ్యవసాయ కూలీలు పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తున్నారన్నారు. విత్తన చట్టాన్ని తీసుకొచ్చి కార్పొరేట్ కంపెనీలకు ఇంకా లాభాలను పెంచడానికి ఒక వ్యవస్థను సృష్టిస్తున్నారని విమర్శించారు. స్వామినాథన్ సిఫారసుల ప్రకారం ఉత్పత్తి ఖర్చుకు 50 శాతం కలిపి మద్దతు ధర ఇవ్వాలనీ, రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాజయ్య, ఉపాధ్యక్షులు మల్లారెడ్డి, యాదవ రెడ్డి, నాయకులు జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.